కథ

# విముక్తి

శ్రీ ఎ. పిచ్చేశ్వరరావు

ఊళ్లోవాళ్ళకందరికీ తెలుసు. సుబ్బమ్మ యీమధ్య బయటికి రావటం మానేసింది. తన చుట్టుగుడిసేమో తనేమో. అంతే — ఆ చుట్టుగుడిసెలో డొక్కునార మంచమూ, ఆ డొక్కునార మంచంమీద సుబ్బమ్మా. వాకిట్లో కోడిపుంజూ.

ఇంతకు పూర్వం వూళ్ళోవాళ్ళందరికీ తల్లో నాలుకలా తిరిగేది సుబ్బమ్మ. కొత్తిల్లు కట్టుకున్నా, యింట్లో కొత్త కోడలు అడుగుపెట్టినా — రూపాయంత 'కుంకంబొట్టు'తో 'లచ్చిందేవి'లా వచ్చేది. ఎవళ్లకి ఆపదొచ్చినా వెళ్ళి ఆశ్వాసన యిచ్చేది. ఊళ్లోవాళ్లందరూ ఒక 'పెద్ద దిక్కు'గా చూచేవారు సుబ్బమ్మంటే.

అట్లాంటిసుబ్బమ్మ యీమధ్య బయటికి రావటం మానేసింది. తన చుట్టుగుడిసేమో తనేమో. అంతే—ఆ చుట్టుగుడిసెలో డొక్కునార మంచమూ, ఆ డొక్కునార మంచంమీద సుబ్బమ్మా. వాకిట్లో కోడిపుంజూ.

ఆ డొక్కునార మక్కులో పండుకుని సుబ్బమ్మ కళ్లు మూసుకునేది. నిద్ర వస్తొందనీకాదు 'నిద్రొందలి పెట్టి నెలపైయింది'. కళ్ళు మూసుకోగానే గరటయ్య కనపడేవాడు. ఆ మనిషితో ముప్ఫైయేళ్లపైగా 'కాపరం' చేసింది. కన్ను పొడచుకుంటే కనపడని చీకట్లో నైనా సరే పాదాల చప్పుడువిని పోల్చిపట్టగలిగేది గరటయ్యేనని. ఆ కోరమీసాలూ, ఆ పొన్నుకర్రా... సుబ్బారెడ్డి మనుషులొచ్చి కర్రిపెయ్య పలుపు విప్పేప్పుడు పంచెచెంగులు బొడ్డులో దోపుకుని, పొన్నుకర్ర భుజాన పెట్టుకుని అడ్డంవెళ్ళే గరటయ్యని తలుచుకుంటే......తన గుండె గడగడలాడేది. వంటింట్లోదల్లా పరుగెత్తికెళ్లి గరటయ్య గడ్డాంపట్టుకుని బ్రతిమలాడకపోతే యేం చేశేవాడో! "యిదుగో. నాయెంక చూచైనా వూరుకోవూ. మనగిత యిట్టావుంటే యెవర్నని యేంలాబం? బగమంతుడే వుండాడు!" అని తనంటే ఆ కోరమీసాలు యెట్లా కదుల్లాడాయి! "ఆ యదవ పాడదొంగనాకొడుకు కొండ్ర కొట్టుకుపోయినప్పుడూ అట్టాగే అంటివి.

... కత్రిపెయ్యని తోలుకుపోతుంటా ఆ మాటే అంట్రాంటివి" అని గుండె తోడుకున్నట్లు మాట్లాడాక. తన కళ్లెంట నీళ్లు గిర్రున తిరిగినయి. తనకి మాత్రం లేదా కత్రిపెయ్యంటే మమత? తన కళ్ళల్లో నీళ్లు తిరిగితే యెద్దులాంటి గౌరటయ్య కుక్కిన పేనయిపొయ్యేవాడు. తరవాత నట్టింట్లో కూర్చుని యెంత కుళ్ళిపోయాడు ఆ మనిషి, మూండ్రోజుల్దాకా మెతుకన్నా ముట్టకుండా.

ఈ మాటలన్నీ గుర్తుకొచ్చేప్పటికి సుబ్బమ్మ కళ్లు చెమ్మగిల్లేవి. ఇప్పుడంటే గొడ్లసాలా లేదు. నట్టిల్లూ లేదు. గౌరటయ్యా లేడు. కళ్లల్లోకి కారుచీకట్లు కమ్ముకొస్తున్నట్లనిపించేది. వళ్లంతా వణికిపొయ్యేది. కళ్లు మూసుకుంటే కనబడతాడని కళ్లు పట్టుబలవంతానా తెరుచుకునేది. తెరుచుకుంటే వున్న చుట్టుగుడిసె. ఒక మూల పుట్టి. పుట్టిలో ముద్దంత ముంత. ఆ ముంత అత్త ఇచ్చింది సుబ్బమ్మకి. "సుబ్బమ్మా దీన్ని కళ్లల్లో పెట్టుకుని పూజించుకో. అచ్చొచ్చిన ముంత" అని చెప్పింది అత్త.

తాను కాపరానికి కొత్తగా వచ్చిన రోజుల్లో కళా సెళా కాగిన 'నెయ్యి' ఆ ముంతలో పోసి, గౌరటయ్య పళ్లెంలో గుమ్మరించేది. సుబ్బారెడ్డి ఆ 'కాంగ్రెస్' కాస్తా పొట్టబెట్టుకుంతర్వాత ఆ ముంతెడు మెంతి 'చల్లా' గౌరటయ్య పళ్లెంలో గుమ్మరించేది. ఇప్పుడు చూసుకుంటే ఆ ముంతెడు 'గింజలు' గూడా లేవు వండుకుతింటానికి.

అందుకనేనేమో, గౌరటయ్య గుండె అంత రాయై పోయింది. "ఆఁ, పిచ్చి దద్దమ్మా, యేం బతుకుతుందే— బతకనంతుద్దో. బతుకుతుద్దో అంటావా. పుట్టి కాణ్ణుంచీ వంచిన్న తలం యెత్తలేదు గండా- పగలనకా, రాత్రనకా, కష్టపడితే, చివరక పిట్టముంతెడు గింజలుగూడా దొరకవాయె నమట్టానికి?" గుండె యెంత రాయి కాకపోతే అంటాడు ఆమాట. అంతే—పైపంచ భుజానేసుకుని చుట్ట కాల్చుకుంటూ బజారులో కెళ్ళాడు. మళ్ళీ గడపతొక్కలేదు.

ఇంకా సుబ్బమ్మ కళ్ళకి కట్టినట్లు కనపడుతూంటుంది చూపగా సాగిపొయ్యే గౌరటయ్య వీపు. అదే చిట్టచివరి చూపు.

గౌరటయ్యతో పాటు కదిలి పోయింది సుబ్బమ్మ ప్రపంచం. తన చుట్టుగుడిసేమో దొక్కనారకుక్కేమో, తనేమో...

"సుబ్బమ్మమ్మా! సుబ్బమ్మమ్మా" అని 'మల్లి' కేకేస్తే మొట్టమొదట 'ఆఁ' అనిగూడ అనలేకపోయింది సుబ్బమ్మ. కళ్ళు తెరచి చూస్తే, తలుపులేని గుమ్మంలో నీడలా నిలబడి కన్పించాడు 'మల్లి.'

"సుబ్బమ్మమ్మా!" అన్నాడు 'మల్లి' మళ్ళీ.

"యెవురు బాబూ!" అంది సుబ్బమ్మ.

"నేనేనమ్మా, మల్లిని. మనాళ్ళంతా చెరువుకట్టమీద పోగయ్యారు. నిన్నొంటబెట్టుకు రమ్మన్నారు రమ్మ" అన్నాడు మల్లి.

"నేనా? చెరువుగట్టుకా...!" అని గొణుక్కుంది సుబ్బమ్మ. తను చెరువుకట్టు యేం ముఖం పెట్టుకొని తొక్కుతుంది?

చివరికి చెంబెడు మంచినీళ్ళు తెచ్చుకోడం గూడా మానేసిందే తను? చెరువుగట్టు పేరుచెబితేచాలు సుబ్బమ్మ గుండె దేవుర్లౌతుంది. చెరువుగట్టుమీద రావిచెట్టు. రావిచెట్టుకింద పుట్టదిమ్మ. పుట్టదిమ్మమీద 'సరస్వతి.' సరస్వతిచుట్టూ 'రజకాళ్ళు.' రజకాళ్ళ వెనక సుబ్బారెడ్డి. ఊళ్లో 'ముగపురుగులు' లేప్పుడు యేంచేశారు! యేంచేశారు ఆ పాపాలభైరవులు...... యేం నవ్వు నవ్వాడు ఆ సుబ్బారెడ్డి ఆ 'పీనుగు' మొఖంతో. ఎట్లా లాక్కుపోయ్యాడు సరస్వతి చెంగుపట్టుకొని... బరబరా...తను మాత్రం యేం చెయ్యగలిగింది? "వుండండి! కుక్కల కొడుకుల్లారా!" అంటూ పిచ్చెత్తినట్టు పరుగెత్తింది సరస్వతి దగ్గరికి. తరవాత యేం జరిగిందో? లేచి చూచేప్పటికి నడుమంతా పిండికొట్టినట్లయింది...

"రా! సుబ్బమ్మమ్మా" అంటున్నాడు 'బుల్లి'. మంచం కోళ్లమీద చేతులానిచ్చి దేకి లేచి కూర్చుంది సుబ్బమ్మ. వూళ్లోవాళ్ళందరూ పోగయ్యారంట...!

లేచి వాకిట్లోకి నడిచింది సుబ్బమ్మ. నడి 'యేసంకాలం'. మిట్ట మధ్యాహ్నం. ఆవిర్లు కక్కుతోంది నేల. సుబ్బమ్మ కళ్లు చిరతలారినయి.

బయట అడుగు పెట్టేప్పటికి భగ్గున మండినయి కాళ్లు. 'మాడు' మండిపోయినట్లయింది. భుజంమీద కొంగు తలమీదగా తిప్పి నోట్లో పెట్టుకుంది సుబ్బమ్మ. అట్లాగే దిక్కులు చూస్తూ మండే కాళ్లని గూడా మరిచిపోయింది. యెక్కడ చూసినా మొండి గోడలు. బొగ్గులైన గుమ్మాలు. మసి బొగ్గులు పూసుకున్న మొండి గోడల్ని చూస్తే...

మనుషు లుంటున్న వూరికిమల్లే లేనే లేదు. వల్లకాడులోలా బూడిద పోగులు. కాకిగూడా కదలటం లేదు. పిచ్చికలు గూడా పలకటం లేదు. సుబ్బమ్మకి 'భీతాహం' వేసింది.

"పదరా బాబూ" అంది సుబ్బమ్మ.

కళ్లెత్తి చూడాలంటే కంపరం పుట్టింది. అట్లాగే తలవంచుకుని బజార్లో 'కత్తి గెడ్డలు' తొక్కుకుంటూ బయల్దేరారు. ముందు బుల్లి, వెనక సుబ్బమ్మ.

పుట్టినకాణ్ణుంచీ నడిచింది సుబ్బమ్మ ఆ బజార్లో. వర్షాకాలం మోకాటి బురదలో ఆ చేతినా యీ చేతినా నీళ్ళ బిందెలు పట్టుకొని గూళ్లు జారేట్టు మోసేది. అప్పుడే పడుతున్న తడితడి దార్లో పూలపాన్పులమీద నడిచినట్టు నడిచేది. "యేఁవేఁ కోడలా!...బుల్లీ!...బాగుండావా...బుడ్డాడిజరం యెనకట్టిందా... మీ ఆయనింకా రాలా... మనఁవాణ్ణెప్పుడెత్తుకోమంటావే..." అంటూ 'యోగాలాపం'గా కత్తి గెడ్డల్ని కూడా మరిచిపోయి నడిచింది ఆ బజార్లో. ఆమనుసే బిడ్డలెంతో ఆ 'బెడ్డ' లంత సుబ్బమ్మకి.

ఎన్ని 'యేసంకాలాలు' వచ్చినయి ఎన్ని పోయినయి. బజార్లో ఒక్క ముగ్గన్నా లేకుండా, పసుపూపిన గడపలు చూడకుండా, గోళీలాడుకునే పిల్లల్ని చూడకుండా, "సుబ్బమత్తా!" అని పిలిచే ఆడపడుచుల్తో మాట్లాడకుండా యెప్పుడు

నడిచింది సుబ్బమ్మ ఆ బజారులో. వూరంతా 'జేజే' మంటోంది. సుబ్బమ్మకి అడుగుపడలా. పొట్ట చేత్తోపట్టుకుని బావురుమంది.

సుబ్బమ్మ బహిర్ప్రపంచంలో పడేప్పటికి 'మల్లి' చేయూతిచ్చి ముందుకు నడిపిస్తున్నాడు. సుబ్బారెడ్డి మేడ- తెల్ల దిబ్బలా కనబడింది సుబ్బమ్మకి. బూడిదల పోగుల వల్లకాడులో కొరివిదయ్యంలా చూస్తోంది సుబ్బారెడ్డి మేడ. మేడ రాజద్వారానికి పెద్దం తాళం వేసుంది. మేడమీద యెర్రజండా యెగురుతోంది.

సుబ్బమ్మ వొక్కసారి వెనక్కి తిరిగి చూచింది. వల్లకాడులో పెళ్ళి పందిరేసినట్లుంది వూరంతా. మొండి గోడలమీదా బూడిద గుట్టలమీదా యెర్ర జెండాలు యెగురుతూన్నాయి. బాల వితంతువు ముఖాన 'కుంకం బొట్టు'లా కళకళలాడుతోంది వూరంతా. గెరటయ్య కోరమీసాల్లోనుంచి నవ్వుతూ పిలుస్తూన్నట్లనిపించింది సుబ్బమ్మకి.

చెరువు మొగ కొచ్చారు మల్లి, సుబ్బమ్మా కలిసి. చెరువు గట్టు కలకల మంటోంది. యెక్కడ చూచినా జనమే. వాళ్ళందరి ముఖాలూ సుబ్బమ్మకి తెలుసు. కొంతమంది బొడ్డులు సొంతంగా తనే కోసింది. కొంతమందికి వుగ్గు పోసింది. తన దోసిళ్ళలో వాళ్ళ దోసిళ్ళు 'కూరి' 'తలంబ్రాలు' పోయించింది. వాళ్ళే చెరువు గట్టునిండా కిటకిటలాడుతున్నారు. కేలి పోతున్నారు. "సంఘానికీ—జై!" అని చెవులు 'గళ్ళు పడేట్టు' అరుస్తున్నారు.

చెరువు గట్టుమీద రావిచెట్టు. రావిచెట్టుమీన యెర్ర జండా. రావిచెట్టుకింద మట్టి దిమ్మ. మట్టి దిమ్మమీద 'పెకాశరావూ, పుర్షోత్తం, పెబాకరుడూ!'

'పెబాకరుణ్ణి' చూడగానే గెరటయ్య గుర్తుకొచ్చాడు సుబ్బమ్మకి. పదిమంది 'కసాయీ కుక్కలకొడుకలు' గెరటయ్యమీదపడి 'నుగ్గూనూచం' చేస్తూంటే యీ 'పెబాకరుడు' యేకా ముందూ సూడకుండా యెల్లి యిద్దరి తలకాయ వొక్క దెబ్బని పలగొట్టాడని చెప్పాడు 'పెకాశరావు.' "యెంత గుండెగల ఘటం!" అని నోరు తెరిచింది ఊరంతా. "పాపం! బిడ్డ! యెంత దెబ్బ తిన్నాడు నా మనిషికోసం" అనుకుంది సుబ్బమ్మ పెబాకరుడి పగిలిన తలకాయ చూచి

సుబ్బమ్మ అట్లాగే నిండు కళ్ళతో చూస్తోంది, దిబ్బమీది వాళ్ళవంకా, దిబ్బ చుట్టూ పోగైన జనం వంకా. చూస్తూ చూస్తుండగానే సుబ్బారెడ్డి గూడా యెక్కాడు దిబ్బమీదికి.

"నుంచోంటా వేందిర సిగ్గులేక!"

"డొక్కలిరగతన్నండి నాయాల్ని!"

"చింతబరికల్తో చావబాదండి!"అంటూ జనం విరగబడింది. సుబ్బారెడ్డి నవగటం లేదు. బెదరటంలేదు.

"యెదవని వురితియ్యండి" అన్నాడు తలారి రామన్న. "అంతే! వురితియ్యాల్సిందే యెదవని" అని వూరంతా వూగిపోయింది.

సుబ్బమ్మ గొంతుకూర్చోబడింది. రెండు చేతుల్తోనూ కణత లదుముకుంటూ

"పాపిష్టి కుక్కల కొడుకని పోనీయండి బాబూ! ఆ పాపం మన కెందుకు?" అంది సుబ్బమ్మ. ఆ మాటలు మల్లికే వినిపించాయి.

"సుబ్బమ్మమ్మా! ఇట్టా కిందటిసారి వదిలిపెడ్తేగాదూ యీ యెదవ యెల్లి పోలీసోళ్లనీ, రజకార్లనీ తీసొచ్చి వూరంతా వల్లకాడు చేశాడు. తగులొద్దా కొంపలు చాలవూ?" అన్నాడు మల్లి.

"ఈణ్ణి గూడా అట్టాగే తగలడనియ్!" అంది సుబ్బమ్మ. వూళ్లోవాళ్ళు వొక్కొక్కళ్ళొక్కొక్కళ్ళే ఎక్కుతున్నారు. రావి చెట్టుకింద మట్టిదిమ్మమీదికి యెక్కి వొక్కొక్కళ్ళు చెబుతున్నారు సుబ్బారెడ్డి చేసిన పనులు. సుబ్బమ్మ కవన్నీ తెలుసు. వాళ్ళు చెప్పేవన్నీ కళ్ళారా చూచింది సుబ్బమ్మ. పచ్చగా పెరిగే కాపరాల్లో సుబ్బారెడ్డి యెన్ని 'నిప్పులు' పోశాడో! "సిత్తరొగొద సెయ్యండి సచ్చినాణ్ణి" అంది సుబ్బమ్మ.

'నిప్పు' లాంటి 'సరస్వతి' కనబడింది సుబ్బమ్మ కళ్ళముందు. రెండు చేతుల్తోనూ కళ్ళు గట్టిగా మూసుకొంది సుబ్బమ్మ...

"సుబ్బమ్మమ్మా! సుబ్బమ్మమ్మా!" అంటున్నాడు మల్లి. ఏమిటన్నట్టు మల్లి వంక చూచింది సుబ్బమ్మ. మల్లి చేతుల్లో పలుపుతాడుంది. మల్లి వెనకాల 'బుర్రావు' వుంది. ఆ 'బుర్రావు' యెవరిదో సుబ్బమ్మకి తెలుసు. సుబ్బారెడ్డి దొడ్లో 'లచ్చిందేవి' ఆ బుర్రావు. నాలుగు కోడెదూడలు పెట్టింది బుర్రావు సుబ్బారెడ్డి దొడ్డిలో. ఆ నాలుగు కోడెదూడలూ పట్టు పట్టెటంలోనూ, బళ్లు లాగటంలోనూ వూళ్లో కల్లా మొనగాళ్లు. బండి లాక్కొంటూ యింటి ముందునుంచీ వెళ్లేప్పుడల్లా సుబ్బమ్మ చూస్తూనే వుండేది.

పుట్టి దోసిలి యేసిన బండిని గండి బురదలోంచి లాగలేక వూళ్లో యెద్దులన్నీ కాడెగేస్తే యీ కోడెదూడలు రెళ్ళు వొక్క వూపుతో వొడ్డుకు లాక్కొచ్చాయని వూరంతా చెప్పుకుంది. గాలేపేస్తే 'ఆగమేఘాల్లో' యెగిరిపోయే యనేవాళ్లు వూళ్లో వాళ్లందరూ. వుండానికి సుబ్బారెడ్డి దొడ్లోనేవున్నా 'రామమ్మ గిత్తలు, రామమ్మ గిత్తలు' అనేవాళ్లు వూరంతా.

"యెవరి దొడ్డో వుంటే నేంది? నా లచ్చిందేవి సంసారం కాదూ" అని మురిసి పోయేది సుబ్బమ్మ.

ఆ బుర్రావు వెనక ఆ నాలుగు కోడె దూడలూ కన్పించాయి సుబ్బమ్మకి.

"సుబ్బమ్మమ్మా! సుబ్బమ్మమ్మా! నీ గోలచ్చిమినీ, కోడెదూడల్నీ, కోండ్రల్నీ నీ కిచ్చేశారు!" అంటున్నాడు మల్లి.

"యేంటీ?" అంది సుబ్బమ్మ బుర్రావు వెంక ఆదేపనిగా చూస్తూ.

"గాదు పెత్తనం యెవళ్లైతే వాళ్ల కిచ్చేస్తున్నారు!" అన్నాడు మల్లి.

ఆ యములోడు సుబ్బారెడ్డో?" అంది సుబ్బమ్మ. "ఆడికి సొంతం యేంవుండి సచ్చింది. అంతా మనోళ్లుకొట్టి పోగేసుకుందేగా!" అంటున్నాడు మల్లి.

(మిగతా 88 వ పేజీలో)

చరమసంధ్య దాపురించి
కూలద్రోయు కిరీటాల!

ఘర్మ జలప్రవాహాల జలపాతపు విద్యుచ్ఛక్తి
నిర్మూలించును నిరంకుశుల పీఠాల్!
రచియించును భవ్యచరిత రక్తాక్షరములతో
కండలు కరిగించిన వారల కథనం!
వియత్తలము లిఖయించును విప్లవలేఖినితో
పడిపోయిన తమ్ముల త్యాగం!
మారక్త దీప్త అరుణ పతాకను
ఆకసమే ఆహ్వానించును!
దివానిశలు జోహార్లెత్తగ
ప్రకృతెల్ల ప్రణమిల్లును!!!

★

( 85 వ పేజీ తరువాయి )

కత్రావు సుబ్బమ్మకేసి దీనంగా చూస్తోంది. సుబ్బమ్మ వుస్నచోట వుండ లేక పోయింది. చేతులు చాచుకొని పరుగెత్తుకెళ్ళి కత్రావు మెడ కౌగిలించుకుంది. కోడెదూడ్ల వీపులు నిమిరింది. కత్రావుకళ్ళ నీళ్లుతుడుస్తూ "నా బంగారం కాదూ! నా లచ్చిందేవి కదూ!" అనిఅంటూన్నపుడు సుబ్బమ్మ కంఠం గద్గదమైంది.

ఊరంతా వొక్కసారి—

"సంఘానికీ—జై!" అంటూ వుప్పొంగి పోతూంటే "సంఘానికీ—జై!" అంటూ తన స్వరం కలిపింది సుబ్బమ్మ.